


# మనం

తూర్పు పశ్చిమ, జిల్లాలు

సోమవారం 21-07- 2025

4 పేజీలు




# కార్మికుల సంక్షేమానికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉంది

- ఆటో కార్మికులకు అన్ని వేళలా అండగా ఉంటాం
- అధికారుల వేధింపులు లేకుండా చూస్తాం
- కార్మికులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేదిలేదు
- సాంకేతిక పరిజ్ఞానంతో ఆటో కార్మికుల ఆదాయం మరింత పెరగాలి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో టీఎన్టీయూసి అనుబంధంగా ఆన్లైన్ ఆటో యూనియన్ ప్రారంభోత్సవం
- యాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, గన్ని కృష్ణ



**రాజమహేంద్రవరం, జూలై 20, మనం న్యూస్ :** కార్మికుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) చెప్పారు.కూటమి ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో టీఎన్టీయూసికి అనుబంధంగా ఏర్పాటు చేసిన ది.రాజమహేంద్రవరం ఆన్లైన్ ఆటో డ్రైవర్స్,అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఆనంద్ రీజన్సీ పందిరి ఫంక్షన్ హాలులో జరిగింది.ఆన్లైన్ ఆటో యూనియన్ కు సంబంధించిన యాప్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తదితరులు ఆవిష్కరించారు.కుడుపూడి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్మిక పక్షపాతి అని,పార్టీలకు, నియోజకవర్గాలకు అతీతంగా తాను కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని, ఇప్పుడు ఆ పరిజ్ఞానంతో ఆటో కార్మికుల కోసం ఒక కొత్త యాప్ రూపుదిద్దుకోవడం ఆనందించదగ్గ విషయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు.ఈ సాంకేతిక పరిజ్ఞానంతో కార్మికులకు మరింత ఆదాయం పెరిగేందుకు దోహదపడేలా ఈ యాప్ రూపొందించారని ఆయన అభినందించారు.

.రోజుకు 24 గంటలు కష్టపడి ఆటో నడిపే ఆటో కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.రాత్రి పగలు పని చేసే ఆటో డ్రైవర్లు ఆటో ఎక్కిన ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానం చేర్చుతారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు.అలాంటి ఆటో కార్మికులు క్షేమంగా ఇంటికి చేరుకుని కుటుంబంతో సంతోషంగా గడపాలని, వారికి ఆదాయం కూడా పెరగాలని అందుకు ఈ యాప్ దోహదపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు.గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రోడ్లు గోతులు పడి అధ్వానంగా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లు వేశామని, అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు.ఆటో ఎక్కిన ప్రయాణికులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఆటో డ్రైవర్లు చెప్పాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు.గత వైసీపీ పాలనలో రాత్రిపూట తిరిగే ఆటో డ్రైవర్లు ఎవరు ఎక్కడ దారికాచి దోపిడీ చేస్తారోనని అనుక్షణం భయంతో గడిపేవారని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లను ఎక్కడికక్కడ అరికట్టి ఇప్పుడు అందరూ నిర్భయంగా స్వేచ్ఛగా బయట తిరిగేలా చేయగలిగామని ఆయన అన్నారు.ఆటో డ్రైవర్లకు అధికారుల నుంచి, పోలీసుల నుంచి వేధింపులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఇటీవల టూ వీలర్ మెకానిక్ కార్మికులకు ఏ పార్టీ అనేది చూడకుండా ప్రమాద బీమా సదుపాయం కల్పించామని,ఆ యూనియన్ అధ్యక్షుడు వేరే పార్టీ అయినా తాము మాత్రం కార్మికుల సంక్షేమం ముఖ్యమని భావించామని ఆయన చెప్పారు.వారి సమస్యను కుడుపూడి సత్తిబాబు తన దృష్టికి తీసుకు వచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు.టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించామని, ఇటీవల మృతి చెందిన ఒక కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్ము అందచేశామని, కుటుంబ పెద్దను కోల్పోయి బాధలో ఉన్న ఆ కుటుంబానికి ఈ బీమా నగదు కొంత ఊరట, ఆర్థిక భరోసా కల్పించిందని ఆయన చెప్పారు. టీడీపీలో సామాన్య కార్యకర్తకు పదవులు లభిస్తాయని అందుకు ఉదాహరణ కుడుపూడి సత్తిబాబు అని ఆయన అన్నారు.ఆన్లైన్ ఆటో యూనియన్ యాప్ రూపొందించిన కొండ రామచంద్రరావును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అభినందించారు.టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ కార్మికులకు న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీఎన్టీయూసీ కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని, యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ కార్మికులు గత వైసీపీ పాలనకు ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనకు తేడా గమనించాలని కోరారు.అప్పుడు ఒక బిడ్డకు అమ్మ ఒడి నగదు జమ చేసేవారని కూటమి ప్రభుత్వం ఇంట్లో పిల్లలందరికీ తల్లికి వందనం పథకంలో నగదు జమ చేసిందని గుర్తు చేశారు.మధ్యాహ్న భోజనం కూడా నాణ్యతతో ఉందని ఆయన అన్నారు.తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే కార్మికులు ఇదంతా గమనించే ఉంటారని ఆయన అన్నారు.మేయరుగా ఆదిరెడ్డి వీరరాఘవమ్మ ఉన్న సమయంలో రాజమండ్రి నగరపాలక సంస్థ పాఠశాలల్లో చదివే పదోతరగతి విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధిస్తే వారిని ఉచితంగా ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్ చదివించే ఆనవాయితీకి శ్రీకారం చుట్టారని,అది ఇప్పటికీ కొనసాగుతోందని కుడుపూడి సత్తిబాబు సంతోషం వ్యక్తంచేశారు.తనలాంటి సామాన్య కార్యకర్తకు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇప్పించారని,ఇది టీడీపీలోనే సాధ్యమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా యాప్ రూపొందించిన కె.రామచంద్రను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కుడుపూడి సత్తిబాబు,గన్ని కృష్ణ తదితరులు సత్కరించారు. సమావేశంలో టీడీపీ నాయకులు యర్రా వేణుగోపాల రాయుడు,నల్లం శ్రీనివాస్, ఉప్పులూరి జానకి రామయ్య,బుడ్డిగ రాధా, చాపల చినరాజు తదితరులు పాల్గొన్నారు.

ది రాజమహేంద్రవరం ఆన్లైన్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు: కుడిపూడి సత్తిబాబు, అధ్యక్షుడు కొండ రామచంద్ర, ఉపాధ్యక్షులు: మడగల చిరంజీవి, కాంద్రకోట వాసు, కార్యదర్శి టమటపు సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శి సూరి దుర్గారావు, కోశాధికారి: నేమల శివ సత్యనారాయణ, ఎమర్జెన్సీ టీం హెడ్: నాయక్ జగపతి, బత్తిన మణికంఠ, అడ్వైజర్ : కాశీ విశ్వనాథరావు బెహరా, కమిటీ మెంబెర్స్: సాయి ఏలూరు,రిమ్మలపూడి బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# చిత్ర కారుడు అంజి కి సత్కారం



**కాత్రేనికోన జులై 20 మనం న్యూస్ :** భీమవరం ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారులు2 గిన్నిస్ రికార్డులు సృష్టికర్త కేరళ వాస్తవ్యులు రాజశేఖరన్ పరమేశ్వరన్ వారిచే జరిగిన లైవ్ పోర్ట్రెయిట్ వర్క్ డెమో లో భాగంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో కాత్రేనికోన కు చెందిన చిత్రకారుడిగా అంజి ఆకొండి సత్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖరన్ తో పాటు ప్రముఖ చిత్రకారులు శేష బ్రహ్మం , కట్టా మహేష్ , ప్రముఖ రచయిత్రి నీరజా పాల్గొన్నారు

# దివ్యాంగులు భగవంతుని స్వరూపులు...

పాలకొల్లులో దివ్యాంగుల సహాయ పరికరాల శిబిరంలో పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి రామానాయుడు.





**పాలకొల్లు, జూలై 20,మనం ప్రతినిధి :** సమాజంలో దివ్యాంగులు పట్ల భగవంతుని స్వరూపాలుగా భావించి మానవత్వంతో మెలగాలని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు లు తెలిపారు. పాలకొల్లు పులపాలక సంఘ కార్యాలయంలో ఆదివారం పాలకొల్లు నియోజకవర్గం స్థాయిలో జరిగిన దివ్యాంగుల సహాయ పరికరాల శిబిరంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ముందుగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు సహాయ ఉపకరణ పరికరాలు అందజేయాలనే ఉద్దేశంతోనే తొలిగా ఈ నియోజకవర్గంలో శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాను కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉక్కు శాఖకు చెందిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నుండి రెండు కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేయనున్నామని తొలిగా 50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో దివ్యాంగులు ఎంతమంది ఉన్నా అందరికీ ఉపకరణ పరికరాలు అందేలా ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మంత్రి రామానాయుడు గురించి మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య గడిపే రామానాయుడు లాంటి మంచి నాయకుడు పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే కావడం ప్రజల అదృష్టం అన్నారు. రామానాయుడు తన తండ్రి ధర్మారావు పేరుతో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ స్ఫూర్తితోనే నా తండ్రి పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి జరిపేందుకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి శ్రీనివాస్ వర్మ తెలిపారు. డబ్బు సంపాదించాలి, దాచుకోవాలని ఆలోచన లేకుండా తనకున్న దాంట్లో ఫౌండేషన్ ద్వారా వందమంది దివ్యాంగులు, వృద్ధులను దత్తత తీసుకోవడం మంత్రి రామానాయుడు నిస్వార్థ సేవకు నిదర్శనం అన్నారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు సహకారం ఎప్పుడూ అందిస్తానంటూ మంత్రి శ్రీనివాస్ వర్మ స్పష్టం చేశారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి రామానాయుడు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వం మానవత్వంతో పనిచేస్తుందన్నారు.దివ్యాంగులు, వృద్ధులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే సహాయ పరికరాల శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాడు టిడిపి ప్రభుత్వ హయాంలో దివ్యాంగులకు 500 నుంచి 3 వేలు నేడు మళ్లీ 3 వేలు నుంచి 6వేలు పెంచి మానవత్వం చాటుకున్నారని,మంచానికి పరిమితమైన , డయాలసిస్ చేయించుకునే వారికి 10వేలు, 15వేలు పెంచి అందజేస్తున్నామన్నారు. గత జగన్ ప్రభుత్వ ఐదేళ్లలో దివ్యాంగులకు అనవసరం అనుకొని రూపాయి కూడా పెంచేందుకు మనసు రాలేదన్నారు. దివ్యాంగులకు సహాయ పరికరాల సాయం అందించే శిబిరాల ఏర్పాటు, పరికరాలు అందజేత వంటివి నోచుకోలేదని చెప్పారు. దివ్యాంగుల పట్ల మానవత్వం లేని వ్యక్తి జగన్- అని పేర్కొన్నారు.నా తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ద్వారా 100 మంది దివ్యాంగులు, మరో వంద మంది వృద్ధులను దత్తత తీసుకొని ప్రతినెల 10 కేజీలు బియ్యం, దుస్తులు, వైద్యసాయం అందజేస్తున్నట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. శిబిరానికి పెద్ద సంఖ్యలో వచ్చిన దివ్యాంగులు, వారి సహాయకులకు టిఫిన్, మధ్యాహ్నం భోజనాలు, ఫ్రూటీ వంటివి మంత్రి రామానాయుడు ఏర్పాటు చేయడంతో పాటు దగ్గరుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి,ఆర్డీవో దాసిరాజు, పాలకొల్లు తాసిల్దార్ యడ్ల కిషోర్, అధికారులు,ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కోడి విజయభాస్కర్ , బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, యర్రం శెట్టి పద్మారావు, ఉన్నమట్ల కబర్ధి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మలను కలసిన తిళ్ళపూడి కో.ఆపరేటివ్ సొసైటీ చైర్పర్సన్ కామిశెట్టి రంగారావు



**పాలకొల్లు, జూలై 20,మనం ప్రతినిధి :** తిళ్ళపూడి కో.ఆపరేటివ్ సొసైటీ ఛైర్పర్సన్ గా నియమితులు అయిన కామిశెట్టి రంగారావు మంత్రి నిమ్మల రామా నాయుడు ను మర్యాద పూర్వకం గా కలిశారు.అదే విధంగా పర్సన్ లు గాఎన్ని కైన బొబ్బనపల్లి రంగారావు , దిడ్ల నందియ్య తిళ్ళపూడి గ్రామ కూటమి నాయకులు ఇంటి శ్రీ రాముడు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, బోడపాటి కాశీ కలిసి ఈరోజు మంత్రి ని మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగన్ రెడ్డికి 3,500 కోట్ల రూపాయల లిక్కర్ స్కేమ్ లో జైలు తప్పదు...

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

**జగ్గంపేట జులై 20: మనం న్యూస్ :** జగ్గం పేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా మద్యాన్ని విక్రయించే పాలసీని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎంపీ మిధున్ రెడ్డి షిట్ అధికారులు విచారించి అరెస్టు చేయటంతో జగన్ మేము ఏ తప్పు చేయలేదు అంటూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతుంటే గురువింద పూస మాట్లాడినట్టుగా ఉందని, నీ నేతృత్వంలోనే ఈ 3,500 కోట్ల రూపాయల స్కేమ్ జరిగిందని ముఖ్యంగా మీ ఎంపీ విజయ సాయి రెడ్డి మీలో మీ వాటాలు తేలక బయటపడ్డారని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఈ స్కామ్ లో ముఖ్య భూమిక వహించగా ఆనాటి ముఖ్యమంత్రి జగన్ కనుసన్న ల లోనే జరిగిందని



తొందర లోజగన్ అరెస్టు తప్పదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ముఖ్యంగా 2019 నుండి 2024 ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానాసిరకం మద్యం అమ్మి అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, వికలాంగులుగా, కిడ్నీ బాధితులుగా, లివర్ వ్యాధి బాధితులుగా మిగిలిపోయారని దీనిపై కూడా జగన్ పై విచారణ జరపాలని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ స్కామ్ లో అప్పుడు క్యాబినెట్లో ఈమద్యం పాలసీని ఆమోదించిన వారందరినీ విచారించాలని దీనికి చంద్రబాబుకి, ఏ సంబంధం లేదని సిట్ అధికారులు ఈ స్కామ్ ను విచారించి బాధ్యులందరినీ జైలుకు పంపిస్తారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, సత్తి సదాశివరెడ్డి, కుంచే తాతాజీ, పాతం శెట్టి నాగేశ్వరరావు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రత కు ప్రజలు సహకరించాలి

## స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీఓ చలం

**కాట్రేనికోన జులై 20 మనం న్యూస్ :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎంపీడీఓ ఎస్ వెంకటాచలం ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గెద్దనాపల్లి పంచాయతీ పరిధిలో ని చింతల మెరక గ్రామం నందు స్థానిక సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు గ్రామాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బి మమత మాట్లాడుతూ ఇళ్లల్లో ఉపయోగించిన వ్యర్థ పదార్థాలను ఎక్కడబడితే అక్కడ పడవేయకుండా తడి పొడి చెత్త వేరు చేసి పంచాయతీ చెత్త వాహనానికి అందజేయాలన్నారు. విద్యార్థులు కు ఈ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు . స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత చేయించి నట్లు పంచాయతీ కార్యదర్శి ఎం టి వి వర్మ తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు లలో బాగా చదువుతున్న విద్యార్థులను సర్పంచ్ అభినందించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు కు మిఠాయి లు, బిస్కెట్ లు సర్పంచ్ అందజేశారు కార్యక్రమం లో సర్పంచ్ దంతులూరి సీతారామ కృష్ణం రాజు,ఉప సర్పంచ్ పట్టా లక్ష్మణ స్వామి,వార్డ్ సభ్యులు, నీటి సంఘం అధ్యక్షులు పి రంగ రాజు, మాజీ సర్పంచ్ లు కముజు లక్ష్మి రమణా రావు, గిడ్డి వెంకట రమణ నాగరాజు, స్థానిక నాయకులు గోడి వెంకట్రావు,సంసాని గంగాధర రావు, చెల్లి నడవపల్లి,లక్ష్మి నాయుడు,కొవ్వూరు ఏసురాజు, దండు వాసు, సంసాని సతీష్,సంసాని మోహన్ కృష్ణ,విత్తనాల వెంకట సురేష్, పోతాబత్తుల నారాయణ రావు, చింతా లోవరాజు,కముజు శ్రీనివాస్,ఉందుర్తి నాగేశ్వరావు, కోరుమిల్లి రాంబాబు,పంచాయతీ సిబ్బంది కోరుమిల్లి శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ పెనుమత్స వెంకట సూర్యనారాయణ, ఎలక్ట్రీషియన్ గిడ్డి శేషా రావు, క్లాప్ మిత్ర కమ్మ సత్తి కృష్ణ,డ్వాక్రా యానిమేటర్లు, అంగన్వాడీ టీచర్స్, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# రాజమండ్రిలో హాలో సలోన్ & అకాడమీ ప్రారంభోత్సవం

## – గ్రాండ్ న్యూ సెలూన్‌ను ప్రారంభించిన హాలో సలోన్ & అకాడమీ...

## – ముఖ్యఅతిథిగా హాజరైన కమిటీ కుర్రోళ్లు ఫేం నటి తేజస్వి రావు...

**రాజమహేంద్రవరం, జూలై 20, మనం న్యూస్ :** అందం, సౌందర్యం, వస్త్రధారణలో అత్యంత ప్రజాదరణను సొంతం చేసుకున్న హాలో సలోన్ %డ% అకాడమీ నేడు రాజమండ్రిలో తన కొత్త సెలూన్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిటీ కుర్రోళ్లు చిత్రంలో తన నటనతో ప్రశంసలు పొందిన ప్రముఖ నటి తేజస్వి రావు హాజరయ్యారు. ఈ వేడుకలో హాలో సలోన్ %డ% అకాడమీ వ్యవస్థాపకురాలు ఈతకోట శ్రావణి పాల్గొన్నారు. హాలో యునిసెక్స్ సలోన్ అండ్ అకాడమీ.., ప్రీమియం బ్యూటీ సేవలను అందించడానికి రూపొందించబడిన సరికొత్త సెలూన్. ఇది స్త్రీ పురుషులు ఇద్దరికీ నిపుణులతో జుట్టు, చర్మం, వస్త్రధారణలో సౌందర్య సేవలను అందిస్తుంది. అంతేకాకుండా బ్యూటీ వెల్నెస్‌లో ప్రొఫెషనల్ శిక్షణా కోర్సులను సైతం అందిస్తుంది. ఘనంగా నిర్వహించిన ప్రారంభోత్సవంలో సౌందర్య ప్రియులు, క్లయింట్లతో పాతంస్థానిక ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి తేజస్వి రావు మాట్లాడుతూ.., " హాలో సలోన్ %డ% అకాడమీ వ్యవస్థాపకురాలు శ్రావణి నాకు ప్రియమైన స్నేహితురాలు. తాను అందిస్తున్న ఈ అధునాతన సేవల్లో నిపుణురాలు. ఆమె ఇప్పుడు ప్రారంభించిన కొత్త సెలూన్ తన అభిరుచి, కృషి, సౌందర్య సేవలకు ప్రతిబింబంగా నిలుస్తున్నా. హాలో సలోన్ %డ% అకాడమీలోని బృందం ఇంతకుముందు ఎక్కడ చూడని ప్రత్యేకమైన, వినూత్న నైపుణ్యాలను కలిగి ఉంది. హాలో బ్యూటీ టీం... ఈ రంగంలో ప్రసిద్ధి చెందాలని, క్లయింట్లు ఈ సేవలను వినియోగించుకోవాలని" తెలిపారు. హాలో సలోన్ %డ% అకాడమీ వ్యవస్థాపకురాలు శ్రీమతి ఈతకోట శ్రావణి... 5 సంవత్సరాలు ఫ్రీలాన్స్ మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేసి, బీ యు మేకప్ ఆర్టిస్ట్రీ అనే బ్రాండ్‌ను నిర్మించి, ప్రస్తుతం




2025లో హాలో యునిసెక్స్ సలోన్ %డ% అకాడమీగా అప్‌గ్రేడ్ చేసి ఈ రంగంలో రాణిస్తున్నారు. ఈ సందర్భంగా తన ప్రయాణం గురించి ఆమె మాట్లాడుతూ.., "రాజమండ్రి అనేది అధునాతన జీవనశైలి, ఆధునిక ఆకాంక్షలతో సంప్రదాయాన్ని అందంగా మిళితం చేసే నగరం. ఈ ఉత్సాహభరితమైన నగరానికి మా సిగ్నేచర్ స్టైల్, సేవలతో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అకాడమీ శిక్షణను తీసుకురావడం సంతోషంగా ఉంది. సోషల్ మీడియా నేడు చాలా శక్తివంతమైన వేదిక. అత్యంత స్నేహపూర్వకంగా, ప్రొఫెషనల్‌గా ఉన్న మా స్టైలిస్టులు చేస్తున్న అద్భుతమైన పనిని మీరు స్వయంగా వీక్షించవచ్చు, పరీక్షించవచ్చు. మా ఈ అద్భుతమైన సౌందర్య ప్రయాణంలో మా క్లయింట్లు మాకు చాలా విలువైనవారు. హాలోలో ప్రతి క్లయింట్ ఈ తరానికి అనువైన అధిక-నాణ్యత సేవను పొందుతారని, ఈ సేవలు వారికి సంతృప్తిని ఇస్తాయని హామీ ఇవ్వగలము. ఫ్యాషన్ ఔత్సాహికులందరికీ, సౌందర్య ప్రియులకు నచ్చే ఏకైక సెలూన్ గా మా వేదిక నిలుస్తుంది" అని పేర్కొన్నారు. హాలో సలోన్ %డ% అకాడమీ ఈ ప్రారంభంతో మరింత ఔత్సాహిక బ్యూటీ నిపుణులను స్కిల్ ఎక్స్పర్ట్స్ గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో క్లయింట్‌లకు విలాసవంతమైన, అనువైన స్థలంలో అత్యాధునిక సెలూన్ సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సర్టిఫైడ్ అకాడమీ ప్రోగ్రామ్‌ల ద్వారా ఔత్సాహిక బ్యూటీషియన్లకు సాధికారత కల్పిస్తూనే అధిక-నాణ్యత



సెలూన్ సేవలను అందిస్తూ ఈ రెండు అద్భుత పనులతో తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఆధునిక, సురక్షితమైన సెటప్ తో పాటుగా ప్రతీ క్లైంట్ వ్యక్తిగత సంప్రదింపులతో ట్రెండ్-ఫార్వర్డ్ సేవను అందిస్తామని నిర్ధారిస్తుంది. స్టైల్- స్కిల్ ప్రత్యేకమైన సమ్మేళనం దీనిని ఫ్యాషన్ ఔస్థాయికులకు చేరువ చేస్తుంది. హాలో సలోన్ & అకాడమీ గురించి: హాలో యునిసెక్స్ సలోన్ %డ% అకాడమీ రాజమండ్రి ప్రేక్షకులకు సాంప్రదాయ బ్రైడల్ స్టైలింగ్ ను తెలుగు భాషలోనే సంప్రదిస్తూ.. స్థానిక ప్రాధాన్యతలకు అనుగుణంగా బ్యూటీ , వస్త్రధారణ సేవలను అందిస్తోంది. ఇది ప్రాంతీయ సౌందర్య పద్ధతులు, క్లయింట్ ఎంపికలను అర్థం చేసుకునే స్థానికంగా శిక్షణ పొందిన నిపుణులను నియమిస్తుంది. అకాడమీ స్థానిక యువతకు కాస్మోటాలజీ, హెయిర్‌స్టైలింగ్‌లో నైపుణ్యం-ఆధారిత శిక్షణతో పాటు అధికారిక ధృవపత్రాలను అందించడం ద్వారా సాధికారతను అందిస్తుంది, వారికి కెరీర్ అవకాశాలను సృష్టిస్తుంది.

# ఫ్లెక్సీలు చించిన వాళ్ళను 23లోగా అరెస్టు చేయాలి

## –లేకుంటే 24న ఎస్పీ ఆఫీసును ముట్టడిస్తాం

## – ఎస్సీ కమిషన్ చైర్మన్ డా. జవహర్ కే గౌరవం ఇవ్వకపోతే ఎలా

## – జిల్లా యస్.పి.కి బహిరంగ లేఖ విడుదల చేసిన ఆకుమర్తి చిన్నమాదిగ దళిత సంఘాల నేతలు

**రాజమహేంద్రవరం, జూలై 20, మనం న్యూస్ :** కొవ్వూరు మండలం, పశివేదల గ్రామంలో ఆదివారం రాష్ట్ర యస్.సి. కమిషన్ ఛైర్మన్ డా కె.యస్. జవహర్ ఫ్లెక్సీలను కొంతమంది వ్యక్తులు అకారణంగా చించివేయడం దారుణమని ఆకుమర్తి చిన్న మాదిగ దళిత సంఘాల నేతలు ఖండించారు. దళిత సంఘాల నేతలు , మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎం ఆర్ పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుమర్తి చిన్నమాదిగ బోయినపల్లి సుందరయ్య కాకినాడ జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దారా యేసురత్నం, పెనుమాక సురేష్, డాక్టర్ ఖండవిల్లి లక్ష్మి ప్రెస్ క్లబ్ లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎస్పీని ఉద్దేశించి రాసిన బహిరంగ లేఖ ప్రతులను మీడియాకు విడుదల చేసారు. ఫ్లెక్సీలను పూర్తిగా పాడుచేసి అక్కడి నుండి తీసివేసి ఆ స్థానంలో కొత్త ఫ్లెక్సీలు పెట్టడం దురదృష్టకరమన్నారు. తెలుగుదేశం పార్టీలోనే ఒక వర్గం ఇలా చేయడం శోచనీయమన్నారు.పెండ్యాల అచ్చిబాబు అనుచరులే ఇలా చేస్తున్నట్లు అనుమానంగా ఉందన్నారు. ఎందుకంటే గతంలో ఇలాగే డా జవహర్ ఫెక్సీలను చించివేసి అవమానపరిచారని వారు పేర్కొన్నారు. ఇప్పుడు కూడా వారి అనుచరుల ప్రోత్సాహంతో కొన్ని గ్రూపులను తయారుచేసి యస్.సి. కమిషన్ ఛైర్మన్ పట్ల కక్షగా, వివక్షగా, అవమానకరంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. నిరంతరం దళితులలోని కొన్ని వర్గాలను రెచ్చగొట్టి గ్రూపులుగా తయారు చేసి శాంతి భద్రతలను భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర యస్.సి. కమిషన్ ఛైర్మన్ .జవహర్ ఫ్లెక్సీలను చించివేసి తొలగించడాన్ని రాష్ట్ర యావత్తు దళితుల ఆత్మ



గౌరవ సమస్యగా తామంతా భావించి ప్రశ్నిస్తున్నామని ఏకంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ ని పరిస్థితే ఈ రకంగా అవమానిస్తా ఉంటే మా పరిస్థితి ఏంటని వారు పేర్కొన్నారు. పోలీసువారికి సమాచారం అందించినప్పటికీ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా ఉండటం చూస్తుంటే, పోలీసులు కూడా రాష్ట్ర దళితులను కించ పరిచినట్లుగా భావించాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. ఒక రాజ్యాంగబద్ధమైన పదవిని నిర్వహిస్తున్న వ్యక్తిని అవమానపరచడం రాజ్యాంగాన్ని, వ్యతిరేకించినట్లే అవుతుందని అన్నారు. ఈనెల 23వ తేదీలోగా దోషులను గుర్తించి అరెస్టు చేయాలనీ, లేకుంటే తూర్పు గోదావరి జిల్లా యస్.పి. కార్యాలయాన్ని ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని ఆకుమర్తి చిన్న మాదిగ ప్రకటించారు. ఈ సమస్యపై రాష్ట్ర వ్యా ప్త ఆందోళనలు జరుగకముందే పోలీసు వారు సమస్యను పరిష్కరించాలని అలాగే నిత్యం శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పై ఎవరైతే ఫ్లెక్సీలు తొలగించారో, ఎవరు దీనిని ప్రోత్సహిస్తు న్నారో ముఖ్యంగా అచ్చిబాబు వర్గం పైన చట్టపరమైన కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఈ విషయంలో వెంటనే కలుగజేసుకుని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పార్టీకి, దళితులకు కూటమి పార్టీకి అగాధం సృష్టించి దూరం చేయించాలని ఆలోచన ఉన్న వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుని అటువంటి వారిని పార్టీకి దూరంగా ఉంచాలని కోరారు. గత ఎన్నికల్లో తామంతా తెలుగుదేశం విజయం కోసమే పనిచేశామనే విషయం మరిచిపోవద్దని అన్నారు. సమస్య పెద్దదికాకముందే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ముప్పిడి రాము, ఈతల పవన్, పాసుపో వినోద్ బాబు, పోరోజు పందు తదితరులు పాల్గొన్నారు.

# నిలకడగా ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం

## అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.





**రావులపాలెం జూలై 20 మనం న్యూస్.** కాకినాడ మెడికేర్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ని హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు వైస్సార్సీపీ చిర్ల జగ్గిరెడ్డి. పద్మనాభం దగ్గరే ఆయన బాగోగులు చూసుకుంటున్న ఆయన కుమారుడు గిరిని పరామర్శించి ధైర్యం చెప్పారు . అనంతరం జగ్గిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ పద్మనాభం ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉందని, ఇప్పుడే మాజీ ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పద్మనాభం కుమారుడు గిరితో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారని, అలాగే ఏ విధమైన ఇబ్బంది వచ్చినా మెరుగైన వైద్యం కోసం ఎక్కడికైనా ఎయిర్ లిఫ్ట్ చెయ్యటానికి సిద్ధంగా ఉండాలని జగన్ ఆదేశించారని జగ్గిరెడ్డి అన్నారు..

# అన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్నాం

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**కొత్తపేట జూలై 20 మనం న్యూస్.** కూటమి పాలనలో అన్ని రంగాల్లోనూ రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం మందపల్లిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి వికాసం దిశగా పయనింపచేస్తున్నామన్నారు. పింఛన్ల పెంపు మొదలుకుని తల్లికి వందనం, మెగా డీఎస్సీ, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇలా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చామని త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు అమలు చేయనున్నామని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమన్నారు.

# రహదారి నిర్మాణానికి అడ్డుపడుతున్న సర్పంచ్

## ఆగ్రహం వ్యక్తంచేస్తున్న పై గ్రామస్తుల.







**రావులపాలెం జూలై 20 మనం న్యూస్.** కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండల పరిధిలోని కొమరాజులంక గ్రామంలో రహదారి సమస్యకు పరిష్కారం కనిపించడం లేదని, గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం లేకుండా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ మేరకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం తరపున కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రూ.40 లక్షల అభివృద్ధి నిధులను మంజూరు చేయాలని ముందుకు రాగానే సమస్య మరో మలుపు తిరిగిందని గ్రాంట్‌ను వినియోగించేందుకు సర్పంచ్ కృష్ణారెడ్డి తీర్మాన కాపీ ఇవ్వాల్సి ఉండగా, ఆయన చేయకుండా, దౌర్జన్యంగా స్పందిస్తూ, కనీసం లారీ మట్టి కూడా వేయనంటూ ఒంటెద్దు పోకడలతో వెళుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక కూటమి నాయకులు, గ్రామ ప్రజలు సోషల్ మీడియాలో వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ నిర్వాహకం వల్ల ప్రభుత్వం ఇచ్చిన నిధులు నిలిచిపోతున్నాయని, గ్రామ అభివృద్ధికి తీవ్రంగా ఆటంకం ఏర్పడుతోందని ప్రజలు వాపోతున్నారు. దీంతో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు కూటమి నాయకులు తమ స్వంత నిధులతో ఎర్ర గ్రావెల్ వేసి తాత్కాలికంగా రహదారి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇది గ్రామ అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిన చర్య అని ఇతర గ్రామాల్లో పార్టీ ప్రమేయం లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కానీ మాకు మాత్రం సర్పంచ్ వ్యక్తిగత పద్ధతుల్లో ఒంటెద్దుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధానం కొనసాగిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# మట్టి కుండలో మధుర పదార్థం పాదంబిక







## అమ్మవార్ణిబోనాల మహెూత్సవం

**.గొల్లప్రోలు జూలై20 మనం న్యూస్:** గొల్లప్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో కొలువైయున్న శ్రీపాదాంబిక.అమ్మవారిబో నాలసంబరాలు ఆలయ కమిటీ సభ్యులు ఆషాడమాసం సం దర్భంగా మట్టికుండలోమధురపదా ర్థంపేరుతోఆషాడమాసంఆదివారం గొల్లప్రోలురైల్వే స్టేషన్ వీధిలో స్థానిక వైఎస్ఆర్ పార్టీ నాయకుడు మొగలి అయ్యారావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీసభ్యులు పర్యవేక్షణలో వేలాది మందిమహిళాభక్తులతోబోనాలజాత ర ఘనంగాచేపట్టారుఈకార్యక్రమా నికి. పిఠాపురం నియోజకవర్గంతో వర్గపాటు కాకినాడ జిల్లా పరిసర ప్రాంత నుండి భక్తులు పాదాంబిక అమ్మవారి బోనాల మహెూత్సవంలో పాల్గొని మట్టికుండలోమధుర పదార్థ అమ్మ వారికి సమర్పించు కొని అమ్మ వారి ఆశీస్సులు పొందడం ఇక్కడ తెలుగు మహిళలు సాంప్రదాయకంగా పాటించ డంలో ఇది సంప్రదాయం అనే చెప్పాలి లిమరి ఇంత విశిష్టతకలిగిన బోనాల సంబరాలు 2 తెలుగు రాష్ట్రాలలో జరుపుకోవడం కారణంగా ఆషాడ మాసం ఆదివారం గొల్లప్రోలు పురవీధులు కోలా టం భజనలు ఊరేగింపులు తప్పిడి గుండ్లు భాజా భజంత్రీలతో సందడి సందడిగా మారాయి. అసౌకర్యం కలగకుండాబోనాలమహెూత్సవంలో అన్ని జాగ్రత్తలు పాటిస్తూ అమ్మవారి బోనాల జాతరఅత్యంత వైభవంగా నిర్వహించారుద. ఈకార్యక్రమంలో రాజకీయాలుకులాలు మతాలకు అతీతం గాఅన్ని వర్గాల ప్రజలు అమ్మవారి మహెూత్సవ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు..

# సేవే పరమావధిగా వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రస్థానం

-దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు 25దేశాల్లో విస్తరించిన క్లబ్

-58సేవా కార్యక్రమాలతో దూసుకెళ్తున్న వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్

-డిసెంబర్ లో హైదరాబాద్ లో వాసవీ క్లబ్స్ ఐకాన్

-ఈ ఏడాది మానవీయత అంశం ప్రాతిపదికన కార్యక్రమాలు

-వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకుళ్ల రామకృష్ణ వెల్లడి

-అట్టహాసంగా దివాన్ చెరువు ఎస్విపీసీ కన్వెన్షన్ లో వాసవి ఇంటర్నేషనల్ మెడికాన్



**రాజమహేంద్రవరం, జూలై 20. మనం న్యూస్ :** ఆర్యవైశ్యులు సభ్యులుగా వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవే పరమావధిగా పనిచేస్తోందని వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వాసవీయన్ ఎరుకుళ్ల రామకృష్ణ చెప్పారు. దివాన్ చెర్వు ఎస్విపీసీ కన్వెన్షన్ లో ఆదివారం వాసవి ఇంటర్నేషనల్ మెడికాన్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర , తమిళనాడు, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాలతోపాటు 25దేశాల్లో వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ విస్తరించి ఉందని తెలిపారు. 2013లో ఉత్తమ అవార్డును అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతులమీదుగా తమ సంస్థ అందుకున్నట్లు ఆయన చెప్పారు. కోటి రూపాయలతో విద్యానిధి పథకంన ద్వారా విద్యార్థులకు చేయూతనిస్తున్నామని, , కోటి 50లక్షల రూపాయలతో స్వయం ఉపాధి పథకం పేరుతొ వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు రామకృష్ణ చెప్పారు. 58రకాల సేవా కార్యక్రమాలను అమలు చేస్తున్నా మన్నారు. 32డిస్ట్రిక్ట్స్ తో, 20వేల క్లబ్ లతో వాసవీ ఇంటర్నేషనల్ పనిచేస్తోందని, వచ్చే డిశంబరులో హైదరాబాద్ లో ఐకాన్ పేరిట సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఒక్కో ఏడాది ఒక్కో థీమ్ తో పనిచేస్తామని ఈ ఏడాది మానవీయత అంశాన్ని థీమ్ గా పెట్టుకున్నామని రామకృష్ణ చెప్పారు. మహాప్రస్థానం పథకం కింద రూ 25వేల రుపాయలను అందిస్తున్నట్లు తెలిపారు. క్లబ్ లో మెంబర్లు చనిపోతే వారికి రూ 3లక్షల రూపాయల సాయం అందిస్తున్నట్లు ఆయన చెబుతూ ఇప్పటివరకు 48కోట్ల రూపాయలను ఈవిధంగా అందించినట్లు వివరించారు. వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిద్దా సూర్యప్రకాశరావు, సెక్రటరీ గార్లపాటి శ్రీనివాస్, సర్వీసెస్ సెక్రటరీ బోడా సాయిసూర్యప్రకాష్, కోశాధికారి సుజాత రమేష్ బాబు, మెడికాన్ వైస్ చైర్మన్ కెకె విపి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, వాసవీయన్ కపుల్స్ నిడమానూరు రాజేష్, సమావేశంలో పాల్గొన్నారు.

**వైశ్యుల సేవాభావం స్ఫూర్తిదాయకం ...**

సమాజంలో తమ కులం అభ్యున్నతికి పాటుపడుతూ మిగిలిన కులాల అభ్యున్నతికోసం కృషిచేస్తున్న వైశ్యుల సేవా భావం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కొనియాడారు. సర్వీసెస్ సెక్రటరీ బోడా సాయిసూర్యప్రకాష్ హోస్ట్ తో నిర్వహించిన వాసవి ఇంట ర్నేషనల్ మెడికాన్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ సామాజిక సేవలలో వైశ్యులు ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటారని అన్నారు. వాసవీ క్లబ్స్ ఇంట ర్నేషనల్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ ఏడాది మానవీయత అంశాన్ని థీమ్ గా చేసుకోవడం అభినంద నీయమని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైశ్యులకు రాజకీయంగా సరైన గుర్తింపు మాత్రం రావడం లేదన్నది వాస్తవమని అయితే తనవంతుగా వైశ్యులను రాజకీయంగా ప్రోత్సహించడానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో వైశ్య కులానికి చెందిన తటవర్తి సత్యవతి రాజమండ్రి ఎమ్మెల్యేగా చేసారని ఆయన గుర్తుచేసారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాస్తు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో వైశ్యులు ముందుకు వెళ్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ గతంలో టిడిపి తరపున గ్రంథి లలితను డిప్యూటీ మేయర్ గా చేశామని గుర్తుచేస్తూ భవిష్యత్తులో కూడా అలాంటి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఎపి ఐ ఐ సి మాజీ చైర్మన్ శ్రీఘా కోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఒక్క వైశ్యుడు తాను కష్టపడి పనిచేస్తూ, పదిమందికీ ఉపయోగ పడే ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో తమవంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇదే ఒరవడితో అందరికీ ఆదర్శంగా ముందుకు వెళ్లాలని సూచించారు. వాసవీక్లబ్స్ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందిస్తూ తనవంతు సహకారం, అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. అతిథులను వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వాసవీయన్ ఎరుకుళ్ల రామకృష్ణ తదితరులు దుశ్శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేసారు. మెడికాన్ కి వెయ్యిమందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

# ముద్రగడ్డకు అస్వస్థత కొద్దిరోజులుగా ఆరోగ్య సమస్యలు



**కాకినాడ జూలై 20 మనం న్యూస్ :** కాపుఉద్య మనాయకుడు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు రాజకీయ దురంధరుడు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంఆరోగ్య పరిస్థితి విషమం గా ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాల నుండి వినిపిస్తున్న సమాచారం వివరాల్లోకి వెళితే కొద్దిరోజులుగా క్యాన్సర్ వ్యాధితో ఇబ్బందులు పడుతూ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు ఆయన కుమారుడైన ముద్రగడ గిరిబాబు కి వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కాకినాడజిల్లాప్రత్తిపాడునియోజకవ ర్గం వైసిపిపార్టీఇంచార్జ్ బాధ్యతలు అప్పగించిన సంగతితెలిసిందేఇటీవ ల.ముద్రగడ గిరిబాబు ప్రత్తిపాడు కాంసెన్సీ లో కార్యకర్తలతో ప్రజలతో విస్తృతసమావేశాలు నిర్వహిస్తున్నా రు దీనిపైజనసేనపార్టీఎన్డీఏప్రభుత్వం కొనసాగుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీనిబలోపేతంచేసేందుకు ఒక అడుగుముందుకేసిసుమారు70 నియోజకవర్గాలలో సొంతంగా బలపడేందుకురంగంసిద్ధం చేసుకున్న నేపథ్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి శాసనసభ్యులుగా ఉరుపుల సత్యప్రభ ప్రాతినిధ్యంవహిస్తుండగా అక్కడజనసేనపార్టీఇంచార్జ్ స్థానం ఖాళీగా ఉండటంతో ముద్రగడ పద్మనాభం కుమార్తె జనసేన పార్టీ ప్రతిపాదు నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని డైరెక్ట్ గా పవన్ కళ్యాణ్ నికోరినట్లుగా సమా చారం దీనిపై మాజీమంత్రి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం రాజకీయపరంగా కుటుంబ సమస్యలతో తన కుమార్తె విషయంలో మానసిక ఒత్తిడికి గురై శనివారం ఒక్కసారిగాషుగర్ లెవెల్స్ ఇవ్వడంతో కాకినాడ ప్రైవేటువైద్యులు పద్మనాభ రెడ్డి ఆరోగ్య పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ డాక్టర్లు సూచనల మేరకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కుటుంబ సభ్యులు ముద్రగడ గిరిబాబు హైదరాబాద్ యశోద హాస్పిటల్ కి త రలించారు. 24 గంటలు గడిచినప్పటి కీ. మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లుగాసమాచారం ఏదేమైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నకాపునాయకు ల్లో ముద్రగడపద్మనాభం అగ్రగన్యుడు ఎంతటి వారినైనావిధినుండితప్పిం చుకోలేరుగా ముద్రగడ ఆరోగ్య పరిస్థితిపై కాకినాడ జిల్లా వైయస్సార్ పార్టీ శ్రేణుల్లో కలవం పాటు మొదలైంది ముద్రగడఆరోగ్యపరిస్థితి మెరుగుపడ లని కొన్నిచోట్లనాయకులు కార్యకర్త లుప్రత్యేకపూజలుద్వారాభగవంతు ని ప్రార్థిస్తున్నారు.

# వచ్చే నెలలో తిరుపతిలో టూరిజం కాన్ క్లేవ్ నిర్వహణ

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

-కాకినాలో కన్నుల పండువగా నిర్వహించిన కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుక

- ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

-ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుకలో భాగంగా ప్రతిభావంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్స్, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు తదితర నటులు, కళాకారులకు మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అవార్డులు ప్రధానం

పిపిపి విధానంలో చేపడుతున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్మెంట్ భాగం కావాలని సూచన

సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు

ఈవెంట్ మేనేజ్మెంట్ ద్వారా మరింత మంది పర్యాటకులను ఆకర్షించాలని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఈవెంట్ మేనేజ్ మెంట్ సమావేశం నిర్వహణ..

తద్వారా ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ల సలహాలు, సూచనలు స్వీకరణ






**కాకినాడ జూలై 20 మనం ప్రతినిధి :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో త్వరలోనే రాష్ట్రంలో ఈవెంట్ మేనేజ్మెంట్ సరికొత్త కార్య కార్యరూపంలోకి వస్తుందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం కాకినాడ విద్యుత్ నగర్ లోని ఏ కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో, ఈమా లైమ్ లైట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రతిభావంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్స్, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు తదితర నటులు, కళాకారులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా తన చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఈవెంట్ పరిశ్రమలో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి, సత్కరించడానికి ఉద్దేశించిన ఈమా లైమ్ లైట్ అవార్డులను అందించడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ పరిశ్రమ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించడం, ప్రశంసించడం గొప్ప విషయమని కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రకృతి సౌందర్యంతో పాటు ఎక్కువ సంఖ్యలో హోటల్స్, రిసార్ట్స్, గదులు, ఈవెంట్ మేనేజ్మెంట్ ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. పిపిపి విధానంలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధిలో భాగంగా సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా అసోసియేషన్లకు సూచించారు. ఈవెంట్ మేనేజ్మెంట్ ద్వారా మరింత మంది పర్యాటకులను ఆకర్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానంలో భాగస్వామ్యులు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఒక ఈవెంట్ మేనేజ్ మెంట్ సమావేశం నిర్వహించి తద్వారా పలు ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ల సలహాలు, సూచనలు స్వీకరించి ముందుకు వెళ్తామన్నారు. ప్రజల్లో పెరుగుతున్న పర్యాటక ఆసక్తిని, ఇంట్లో జరిగే శుభకార్యాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు చేస్తున్న ఈవెంట్లను, ఈవెంట్ మేనేజ్ మెంట్ కు పెరిగిన ఆదరణ, ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యులను చేసేందుకు కృషి చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మారుతున్నప్రపంచంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కి ప్రాముఖ్యత సంతరించుకుందని మంత్రి దుర్గేష్ వివరించారు. గతంలో ఎవరికి వాళ్లే కార్యక్రమాలు చేసుకునే పరిస్థితి నుండి నేడు ఇంట్లో జరిగే కార్యక్రమాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు ఈవెంట్ మేనేజ్ మెంట్ ల పైనే ఆధారపడ్డ పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ లో మంచి ఈవెంట్ లు చేయాలని అసోసియేషన్ కు, కార్యవర్గ సభ్యులకు శుభాశీస్సులు అందించారు. అదే విధంగా పూర్తి స్థాయిలో అవకాశాలు రాక, స్థానిక ప్రతిభను వినియోగించుకోకపోవడం వల్ల ఇతర ప్రాంతాల్లో ఉండే ఈవెంట్ మేనేజర్ లపై ఆధారపడే పరిస్థితి ఉందని కొన్ని ఉదాహరణలు తెలిపారు. వాటన్నింటిని దృష్టిలో ఉంచుకొని స్థానికంగా ప్రతిభ గల మానవవనరులను ప్రోత్సాహించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈవెంట్ ను నిర్వహించే సామర్థ్యం స్థానికంగా ఉన్న యువతలో మెండుగా ఉందన్నారు. దానిని వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో టూరిజంకు ఆదరణ పెరుగుతోందని మంత్రి దుర్గేష్ అన్నారు. భవిష్యత్ లో ఏ ఇజం ఉండదు కేవలం టూరిజం మాత్రమే ఉంటుదన్న సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యలను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. గతంలో పర్యాటక రంగానికి ఇంత ప్రాధాన్యత లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అటు శ్రీకాకుళం నుండి ఇటు అనంతపురం వరకు ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ మధ్య కాలంలోనే విశాఖపట్నం, విజయవాడలలో టూరిజం కాన్ క్లేవ్ లు నిర్వహించామన్నారు. త్వరలోనే తిరుపతిలో ఇన్వెస్టర్ కాన్ క్లేవ్ నిర్వహిస్తామన్నారు. పీపీపీ విధానంలో పర్యాటక అభివృద్ధి చేపట్టేందుకు ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. టూరిజం ప్యాకేజీల ఏర్పాటు, పర్యాటకుల కోసం యాక్టివిటీస్ తీసుకొస్తున్నామన్నారు. రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ ల అవసరం ఉంటుందన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు, పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేందుకు తాము చర్యలు చేపట్టామని అందులో భాగంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ లను వినియోగించుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటకులను ఆకర్షించేందుకు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందన్న అంశంపై ఈవెంట్ మేనేజ్ మెంట్ లు దృష్టిపెట్టాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కాకినాడ,రాజమహేంద్రవరం, అమలాపురంల నుండి ఈవెంట్ మేనేజర్స్, ఈవెంట్ లలో పాల్గొనే కళాకారులకు సరైన అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తానని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈవెంట్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ లను ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకొని ఎలాంటి అవకాశాలు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వపరంగా దృష్టిసారిస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ లో అద్భుతమైన ప్రతిభకలిగిన వ్యక్తి, జనసేన క్రియాశీల కార్యకర్త చింతపల్లి బన్ని అని ఆయన్ను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. కార్యక్రమంలో సినిమా రంగానికి సంబంధించిన నటీనటులు, కళాకారులు, కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ నిర్వాహకులు,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాము కార్టూన్ కి జాతీయస్థాయి బహుమతి






**అమలాపురం, జూలై 20 మనం న్యూస్ :** “విశాలాక్షి” సాహిత్య మాసపత్రిక 16 వ వార్షికోత్సవం సందర్భంగా ‘ మామిడిపూడి రామ కృష్ణయ్య స్మారక జాతీయస్థాయి కార్టూన్ పోటీల్లో అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన వ్యంగ్య చిత్రకారుడు, మాడా రాము గీసిన కార్టూన్ కి ప్రత్యేక బహుమతి లభించింది. 170 ఎంట్రీలు వచ్చిన ఈ పోటీలో ప్రఖ్యాత కార్టూనిస్ట్ జయదేవ్ బాబు 35 కార్టూన్లు బహుమతుల కు అర్హమైనవి గాఎంపికచేసినట్లు “విశాలాక్షి” సంపాదకుడు ఈతకోట సుబ్బారావు నుండి రాము సమాచారాన్ని అందుకున్నాడు. జులై 20 ఆదివారం నెల్లూరు లో జరిగిన విశాలాక్షి మాసపత్రిక 16 వ వార్షికోత్సవ వేడుకలలో “విశాలాక్షి విరజల్లులు” పేరుతో బహుమతి పొందిన కార్టూన్ల సంకలనాన్ని పబ్లిషర్ కోసూరి రత్నం,ఎడిటర్ సుబ్బారావు,శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, శతాధిక గ్రంధాకర్త జీ వీ పూర్ణ చంద్, నెల్లూరు 25 సంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి తదితర ప్రముఖుల సమక్షంలో విడుదల చేసి విజేతలైన వ్యంగ్య చిత్రకారుల ను అభినందించారు

## రెండోవ రోజు ఆచూకీ లభ్యం కాని గోదావరిలో గల్లంతయిన యువకుడు

యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేస్తున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు.





**ఆత్రేయపురం జూలై 20 మనం న్యూస్.** అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఓ యువకుడు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నివాసి పామర్తి దీనేష్ (23), ఇంజనీరింగ్ విద్యార్థి గోదావరిలో గల్లంతైన విషయం తెలిసిందే మొదటి శనివారం గలించినప్పటికి ఆచూకీ లభ్యం కాకపోవడంతో, రెండోరోజు కూడా ఆచూకీ లభ్యం కాలేదని రూరల్ సీఐ సి హెచ్ విద్యాసాగర్ వెల్లడించారు. యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యల్లో భాగంగా పోలీసులు, ఫైర్ సిబ్బంది, ఎస్డిఆర్ఎఫ్ మూడు బృందాలుగా విడిపోయి గోదావరిలో జల్లెడ పట్టినట్లు తెలిపారు.

## సారా బట్టీలపై దాడులు



**తాళ్లపూడి, 20 జూలై (మనం న్యూస్ ) :** జిల్లా ఎస్పీ నర్సింహ కిషోర్ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ సూచనలతో తాళ్లపూడి పోలీసులు సారా బట్టిలపై దాడులు ఆదివారం నిర్వహించారు. దీనిలో భాగంగా సూరయ్యపేట బీమోలు సరిహద్దుల్లలో మారుమూల గల చింతలపూడి కెనాల్ కాలువ గట్టుల వెంట సారా కాస్తున్నారన్న సమాచారం తో పరిశీలించగా, అక్కడ సారాకు ఉపయోగించే 4 పీపాల బెల్లం వూటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ మాట్లాడుతూ, సారా, పేకాట, కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. డ్రోన్ నిఘా ఉందని హెచ్చరించారు.

## ప్రతిభకు సత్కారం

విద్యార్థిని ని అభినందించిన వూటుకూరి కుటుంబం



**అమలాపురం జూలై 20 మనం న్యూస్ :** బండారులంక గ్రామంలో అంకం బాల సోమ శేఖర్ రమాదేవి దంపతుల కుమారుడు చి:అంకం యశ్వంత్ కృష్ణ కు జే ఈ ఈ మెయిన్స్ లో 98.790 జే ఈ ఈ అడ్వాన్స్ లో 4652 (కేటగిరి) ర్యాంక్ సాధించి ఐఐటీ ధర్వార్డ్ లో సీటు సాధించి నందుకు గాను వూటుకూరివీరబ్రహ్మం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కుటుంబ సభ్యులు వూటుకూరి సోమరాజు వూటుకూరివీరబ్రహ్మం( బాబి) గీతిక యశ్వంత్ కు మెమంటో శాలువాతో చిరుసత్కారం చేసి భవిష్యత్తులో మరెంతో విజయాలు సాధించి మన గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం ఎంతో అద్భుతంగా జరిగింది ఈ సందర్భంగా యశ్వంత్ తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి వీరబ్రహ్మం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## వైసీపీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 20(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో శనివారం రాత్రి నూతన గ్రామ కమిటీ నియామకాన్ని మండల అధ్యక్షుడు ఓరుగంటి నాగేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడిగా పోల్నాటి శ్రీనివాసరావు ప్రధాన సెక్రటరీలుగా పోల్నాటి వరప్రసాదు చల్లగాలి ఈశ్వరరావు సిర్ర రాజేష్ వసంతాటి శివాజీ నియమితులయ్యారు ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా ఓరుగంటి నాగేంద్ర మాట్లాడుతూ2029 వైసిపి గవర్నమెంట్ ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## గంగానమ్మకు చీర జాకెట్ సమర్పించిన భక్తులు



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 20(మనం న్యూస్) :** ఆషాడమాసం సందర్భంగా గురవాయిగూడెం అయ్యప్ప స్వామి దేవాలయం నుండి గ్రామ దేవత గంగానమ్మ గుడి వరకు భక్తులు సారే చీర అమ్మవారికి సమర్పించి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ వారు గ్రామ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గడప గడపకు సూపరిపాలన తొలి అడుగు



**తాళ్లపూడి, 20 జూలై (మనం న్యూస్ )** మండలంలోని అన్నదేవరపేట లో క్లస్టర్ ఇంచార్జ్ కూచిపూడి గణపతి కృష్ణ యువతతో కలిసి సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని గడప గడపకు విజవంతంగా బూత్ కన్వీనర్లు మరియు కో కన్వీనర్లు తో కలిసి ప్రభుత్వం పథకాలను వివరిస్తున్నారు. యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లతో మాట్లాడి అయన పరిధిలో ఉన్న ప్రతి బూత్ లో డేటా కలెక్ట్ చేసి వారితో మాట్లాడి ఇంకా మెరుగ్గా పార్టీ కోసం కష్టపడాలని సూచనలు, సలహాలు ఇవ్వటం జరుగుతుంది. ఈ సందర్భంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి తాళ్లపూడి మండలానికి పరిశీలకులుగా వేసిన మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ బొడ్డు అమ్మి రాజు మరియు తాళ్లపూడి మండల తెలుగుదేశం పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ గెడ్డం గణేష్ అన్నదేవరపేట యువతని కలిసి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలాగా ఇంకా కష్టపడాలని సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో క్లస్టర్ కూచిపూడి గణపతి కృష్ణ తో పాటుగా పల్లి ప్రకాష్, పొలోతు రాజు, కొడమంచిలి జాన్, కొడమంచిలి వినయ్, కొండే వెంకట్రావు, ఉప్పె శివ, కొండే అనిల్ తదితరులు పాల్గున్నారు.

## స్వచ్ఛంద సంస్థ ద్వారా పేదవాడికి భరోసా





**కైకలూరు,జులై 20,మనం ప్రతినిధి :** గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కు స్వాగతం పలికిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ నాయకులు బూరు బోయిన శ్రీనివాసరావు స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్ నందు కొండ్రెడ్డి సత్యనారాయణ ఆహ్వానం మేరకు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఉమ్మడి కృష్ణజిల్లా మరియు కైకలూరు నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ఇలాంటి స్వచ్ఛంద సేవ సంస్థలు చాలా అభినందనీయం. ప్రతి పేద వాడు వీరి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి సేవ సంస్థల వలన ఎందరో నిర్భాగ్యులకు కూడు గుడ్డ అందుతుందని మరింత మంది ఈ సేవ సంస్థల్లో చేరి పేదలకు సేవ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢం సారె సమర్పించిన మహిళలు





**కైకలూరు,జులై 20,మనం ప్రతినిధి :** ఆధ్యాత్మిక సాధనకు ఆషాడం పవిత్రమైన మాసం అమ్మవారిని ఇంటి ఆడపడుచు గా భావిస్తారు. కైకలూరు మండలం రాచపట్నం గ్రామస్థులు అందరూ కలిసి గ్రామ దేవతలైన గంగానమ్మ, చల్లాలమ్మ వార్లకు గ్రామంలోని ఆడపడుచులు అందరూ కలిసి అమ్మవారికి పొంగళ్ళు విశేష పూజలు చేసి అమ్మవారికి కుంకుమ గాజులు ప్రసాదాలు సమర్పించారు. రాచపట్నం గ్రామంలో పాడి పంటలు, శిరి సంపదలతో తులతూగాలని అమ్మవారి చల్లని దీవెనలు గ్రామంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని గ్రామ దేవతలకు ఆషాడం సారె సమర్పించి అమ్మవార్లను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల మోహన్ రావుకు ఘన నివాళి



**గాంధీనగర్ జూలై 20 మనం న్యూస్ :** సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ విజయవాడ డివిజన్ అధ్యక్షులు సౌత్ మానిటరింగ్ కమిటీ అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఆకుల రాఘవేంద్రరావు తండ్రి ఆకుల మోహనరావు దశ దిన కర్మ కేదారేశ్వరపేటలోని వారి నివాసం లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పొలిటికల్ సెక్రటరీ నంబూరి నరసింహారావు, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆకుల మోహనరావు దశదినకర్మ లో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. బీజేపీ, జనసేన, టీడీపీ శ్రేణులు , పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు భారీగా హాజరయ్యారు..

## ఘనంగా బోనాలు పండుగ



**అమలాపురం జూలై 20 మనం న్యూస్ :** మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా కీసర మండలం నాగారం వివేకానంద నగర్ కాలనీ శ్రీ మైసమ్మ తల్లి ఆలయం నందు ఆదివారం బోనాలు పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా పోతురాజు విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి పోతురాజు విన్యాసాలు తో కుటుంబ సమేతం గా ఘనంగా ఉచ్చిల రవి కుమార్ బోనం సమర్పించారు కార్యక్రమం లోమాజీ కౌన్సిలర్ కే అనంత రెడ్డి, ఉచ్చిల రవి కుమార్ మల్లికార్జున, నాగయ్య,పంగా శ్రీ హరి, రాజు, రవి, కుమార్, కృష్ణ, గణేష్, యాకోబు తదితరులు పాల్గొన్నారని ఉచ్చిల రవి తెలిపారు

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి




**కాట్రేనికోన, జూలై 20 మనం న్యూస్ :** కాట్రేనికోన మండలంలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలికి పకృతిని కాపాడాలని, భవిష్యత్తు, భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని స్లోగాన్స్ ఇచ్చారు.అందరూ కలిసి ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలని ప్రతిజ్ఞ చేశారు అమలాపురం డివిజన్ పంచాయతీ అధికారి పి బొజ్జిరాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించడానికి అందరూ ముందుకు రావాలనీ, అలాగే ప్లాస్టిక్ బదులు నారసంచులను వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపీడీవో వెంకటాచలం, కాట్రేనికోన గ్రామ సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, కార్య దర్శులు జె.వి.వి.సత్యనారాయణ, వెంకట రమణ,ఎం.శ్రీనివాస వర్మ ఎం టీ వి వర్మ , వెంకటేశ్వరరావు, చంటి, సూరిబాబు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పలువురు సర్పంచులు కూటమినాయకులు ,కార్యకర్తలు,విద్యార్థులు,ఉపాధ్యాయలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

### ఘంట శ్రీనివాసరావు.

- కన్నుల పండుగగా, అట్టహాసంగా సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం
- చిన్న వయసులోనే చైర్మన్ బాధ్యతలు
- నీటి సంఘం అధ్యక్షులుగా, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులుగా సేవలు కనుల పండగగా అట్టహాసంగా
- గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి
- పార్టీ నాయకులు అభిమానులు, హితులు, స్నేహితులు, గ్రామస్తులతో అట్టహాసంగా ఊరేగింపు.



**ఇరగవరం జులై 21 మనం న్యూస్ :** రైతుల సంక్షేమానికి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కంతేరు వ్యవసాయ సహకార పరపతి సంఘం( సొసైటీ) త్రిసభ్య కమిటీ చైర్మన్ ఘంట శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కంతేరులో ఆయన తోటి సభ్యులతో కలిసి చైర్మన్ పదవికి ప్రమాణస్వీకారం చేశారు.కట్టవపాడు చైర్మన్ గృహము నుండి ఊరేగింపుగా బయలుదేరి కంతేరు సొసైటీ వద్దకు చేరుకున్నారు.హితులు స్నేహితులు అభిమానుల సమక్షంలో కనుల పండుగగా, అట్టహాసంగా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తుల పలువురు మాట్లాడుతూ చిన్న వయసులోనే సొసైటీ చైర్మన్ గా పదవి దక్కడం శుభ పరిణామం అన్నారు.యువకుడు ఉత్సాహవంతంగా గ్రామాభివృద్ధి పనుల్లో విరివిగా పాల్గొనే సదవకాశం ఉందన్నారు.గ్రామ సమస్యల పరిష్కారంలో అభివృద్ధిలో శ్రీనివాసరావు కృషి ఎనలేనిది అని కొనియాడారు. నిబద్ధత, పట్టుదల, సేవా తత్వం కలిగిన నేతకు సొసైటీ అధ్యక్షుడిగా పదవిని అందించిన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కు కంతేరు గ్రామ ప్రజల పక్షంగా కృతజ్ఞతలు తెలిపారు. యువతకు అవకాశాలు అందించడం అనేది మంత్రి రామానాయుడు ముందు చూపుకు నిదర్శనం అన్నారు. పలువురు ఆయనకు పూలమాలలు సాలువాలు కప్పి తమ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, గ్రామస్తులు, రైతులు, పాల్గొన్నారు.

## పచ్చదనమే మానవాళికి ప్రాణవాయువు - శ్రీ చైతన్య విద్యార్థుల గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం

పచ్చదన పరిరక్షణకు శ్రీ చైతన్య విద్యార్థుల ర్యాలీ అభినందనీయం.- నల్లజర్ల ఎం.డి.ఓ.సింహాద్రి






**నల్లజర్ల జులై 20 మనం న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేస్తూ, నల్లజర్ల శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో ప్రతీ సంవత్సరం నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా"గ్రీన్ ఇండియా మిషన్" కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద గలా శ్రీ చైతన్య విద్యార్థులచే ఈ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ అధికారి(ఎం.డి.ఓ.)సింహాద్రి రావు ప్రారంభించారు. తొలుత పాఠశాల విద్యార్థులు నల్లజర్ల ప్రధాన రహదారులపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. "ఒక మొక్క - ఒక జీవితం", "పచ్చదనం పెంచుకుందాం %-% భవిష్యత్ కాపాడుకుందాం" వంటి నినాదాలతో కూడిన ఫ్లకార్డ్స్తో వారు ప్రజల్లో పచ్చదనం ప్రాముఖ్యతను చాటి చెప్పారు.ర్యాలీ అనంతరం స్థానిక బస్స్టాండ్ వద్ద విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని అందించారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలు, వాయు కాలుష్య నియంత్రణ, గాలి నాణ్యత పెంపు, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలను ఈ సందర్భంగా నల్లజర్ల ఏ. ఎస్.ఐ.మోహన రావు వివరించారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుల రాంప్రసాద్ విద్యార్థులకు నీడనిచ్చే మొక్కలను నాటడం,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం,నీటిని పొదుపుగా వాడడం,మొక్కలను నరకడా వలన కలిగే అనర్థాలగురించి,ప్లాస్టిక్ వాడకం వలన మానవాళికి కలిగే నష్టాలు పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వెంకట్,జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కిరణ్,స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇంచార్జి నాగేశ్వర రావు,సైన్స్ టీచర్ శేఖర్,అభిషేక్,అనిల్, సరిత, దిలీప్,వివేక్,రాజు,రవి తదితర ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు, పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం చూసి ప్రజలు ప్రశంసలు కురిపించారు.

# అన్ని ఆరాధనలలో కన్నా అన్న సమారాధన మిన్న

:- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం 49వ వార్డులోని సుబ్బారావు నగర్ వీధిలో 32వ శ్రీ దుర్గా దానవాయి బాబు నాగమ్మ తల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్

అనంతరం అన్నసమారాధనలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

నారాయణపురం గెయిల్ ఆఫీస్ ప్రక్క రోడ్డులోని కోట సత్తెమ్మ, లక్ష్మీదేవి ఆలయాన్ని సందర్శించి ఆషాడమాస కుంకుమ పూజా మహోత్సవంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

కొంతమూరులో కొలువై ఉన్న కనకదుర్గమ్మ దేవిని దర్శించుకున్న మంత్రి దుర్గేష్.. అనంతరం జాతర వేడుకల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించిన మంత్రి దుర్గేష్

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించిన మంత్రి దుర్గేష్










**రాజమహేంద్రవరం జూలై 20 మనం ప్రతినిధి :** అన్ని ఆరాధనలలో కన్నా అన్న సమారాధన మిన్న అని అందుకే అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపమని అంటారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ఆషాడమాసం చివరి ఆదివారం కావడంతో మంత్రి కందుల దుర్గేష్ పలు అమ్మవారి ఆలయాలను, ఇతర ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత ఆలయ అధికారులు మంత్రి దుర్గేష్ కు పూర్ణ కుంభాలతో ఘన స్వాగతం పలికారు. తొలుత రాజమహేంద్రవరం 49వ వార్డు భవానీపురంలోని సుబ్బారావు నగర్ వీధిలో 32వ శ్రీ దుర్గా దానవాయి బాబు నాగమ్మ తల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొని అనంతరం అన్నసమారాధనలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఆ తర్వాత నారాయణపురం గెయిల్ ఆఫీస్ ప్రక్క రోడ్డులోని కోట సత్తెమ్మ, లక్ష్మీదేవి ఆలయాన్ని సందర్శించి ఆషాడమాస కుంకుమ పూజా మహోత్సవంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భవానీపురంలోని సంతోష్ నగర్ దగ్గర కొంతమూరులో కొలువై ఉన్న కనకదుర్గమ్మ దేవిని దర్శించుకున్న మంత్రి దుర్గేష్ అనంతరం జాతర వేడుకల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భగవంతుడి సేవలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పదిమంది ఆకలి తీర్చడం నిజంగా ఒక అదృష్టమని, పేద ప్రజలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. దైవ కార్యక్రమాలతో పాటు సామాజిక సేవ అలవాటు చేసుకోవాలన్నారు. ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, భక్తులకు సౌకర్యాలు కల్పించడం, పండుగలు, విశేష దినాల్లో చేస్తున్న ఏర్పాట్లు బాగున్నాయని మంత్రి దుర్గేష్ అన్నారు.

## జంగారెడ్డిగూడెం లో జన సేన ఆత్మీయ సమావేశం



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 20(మనం న్యూస్) :**సమావేశంలో జన సేన సీనియర్ నేత కరాటం రాంబాబు ఆధ్వర్యంలో నూతనంగా పార్టీ లో చేరిన జడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ కి ఘన స్వాగతం పలికిన జన సేన నేతలు జన సేన లోకి రావడం చాలా సంతోషంగా ఉంది. నేను రాజకీయం నేర్చుకుంది కారటం కుటుంబం తోనగతంలో సర్పంచ్ గా పనిచేసిన క్రమంలో రెండు సార్లు ఉత్తమ సర్పంచ్ అవార్డుల అందుకున్నాను. జన సేన క్రమశిక్షణ కలిగిన పార్టీ పంచాయతీ రాజ్ వ్యవస్థలో పవన్ కళ్యాణ్ తీసుకున్న మార్పులకి ఆకర్షితుడినై పార్టీలో చేరానే తప్ప మరే కారణం లేదు అన్నారు. బయట అనేక అపోహలతో అసత్య ప్రచార ఆరోపణలు చేస్తున్నారు.జనసేన కుటుంబం నాకు ఘన స్వాగతం పలకడం ఎంతో సంతోషంగా ఉంది అని కొనియాడారు ఈ సందర్భంగ కారటం రాంబాబు మాట్లాడుతూ జనసేనలో బాబ్జికి మంచి పదవి లభిస్తుందని ఆశిస్తున్న అన్నారు పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## సొసైటీ ని అభివృద్ధి పధంలో నడిపిస్తాను.



**కాట్రేనికోన జూలై 20 మనం న్యూస్** కుండలేశ్వరం సొసైటీ ని అభివృద్ధి పథం లో ముందుకు నడిపిస్తానని నూతన అధ్యక్షులు గా నియమితులైన గంగుమళ్ళ రవి కుమార్ తెలిపారు. స్థానిక శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం లో డైరెక్టర్ లతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నూతన కార్యవర్గం ను అభినందించారు. కార్యక్రమం లో డైరెక్టర్ లు కర్రి వీర వెంకట సత్యనారాయణ, బీర అంబేద్కర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరావు, ఒగూరి భాగ్య శ్రీ, స్థానిక సర్పంచ్ గోకరకొండ గౌరీ సుబ్బలక్ష్మి సత్యనారాయణ, టీ నాగేంద్ర, ఏ శ్రీను,, పుండ రిష్, బాల ప్రసాద్ రత్న శ్రీ, నూకల దుర్గ,నూకల మూర్తి, భీమాల సూరిబాబు, సొసైటీ సి ఈ ఓ కే లక్ష్మణ రావు, గంగుమళ్ళ భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## విజయ దుర్గ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు.

ఆషాడం సందర్భంగా సుమారు 700 మందికి చికెన్ దమ్ బిర్యాని పొట్లాలు వితరణ

34 ఏళ్లుగా పూజలు, అన్నప్రసాద వితరణ కొనసాగింపు

గ్రామ సర్పంచి నక్క శ్యామల సోనీ, సొసైటీ అధ్యక్షులు నక్క వేద వ్యాస శాస్త్రి, తదితర నాయకులు హాజరు



**పెనుగొండ జులై 20 మనం న్యూస్ :** పెనుగొండలో కొలువైన భక్తుల కోర్కెలు తీర్చే విజయ దుర్గ భవాని అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆషాడ మాసం సందర్భంగా సుమారు 750 మంది భక్తులకు చికెన్ దమ్ బిర్యాని పొట్లాలను అందించారు. 34 ఏళ్లుగా ఆషాడంలో ఈ విధంగా కొనసాగింపు జరుగుతుందని ఆలయ పెద్దలు తెలిపారు. ఈ పూజలు పెనుగొండ శ్రీ భవానీ పీఠం గురు భవాని పిల్లి శంకరం గురుమాత పిల్లి దుర్గమ్మ ఆధ్వర్యంలో విజయ దుర్గ భవాని ఆలయం వద్ద ఘనంగా నిర్వహించడంతో పెనుగొండ పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తేజ్జా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచి నక్క శ్యామలా సోని సొసైటీ అధ్యక్షుడు నక్కా వేద వ్యాస శాస్త్రి పిల్లి శివయ్య, చిన్న శంకరం, తెలంగాణ దప్పు శీను, మేరైటీ శ్రీను , లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మనం

సోమవారం 21 - 07 - 2025

# త్వరలోనే శక్తిస్వరూపిణి కోట సత్తెమ్మ ఆలయ దీర్ఘకాలిక అభివృద్ధికి శ్రీకారం

:- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

తిమ్మరాజుపాలెంలోని ప్రసిద్ధ అధ్యాత్మిక పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ కోట సత్తెమ్మ ఆలయాన్ని సందర్శించుకొన్న మంత్రి కందుల దుర్గేష్

ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దుర్గేష్

ఆలయ పరిసర ప్రాంతాల పరిశీలన.. సౌకర్యాలపై భక్తులను ఆరా తీసిన మంత్రి దుర్గేష్

ప్రతిష్టాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టు అంతర్భాగంలో కోటసత్తెమ్మ ఆలయ అభివృద్ధికి కృషి..త్వరలోనే పనులు ప్రారంభం

అధ్యాత్మికతను మెరుగుపరిచేలా ఆలయ ఆవరణ అభివృద్ధి, ఆలయ గోపురం ఆధునికీకరణ.. భక్తుల సౌకర్యార్థం అదనపు యాత్రికుల వసతి గృహాలు తదితర మౌలిక వసతుల కల్పన

సీఎం, డిప్యూటీ సీఎంల నేతృత్వంలో ఆలయాలు, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడి











**నిడదవోలు జూలై 20 మనం న్యూస్** ప్రతిష్టాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టు అంతర్భాగంగా ప్రఖ్యాత కోటసత్తెమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు రూరల్ మండలంలోని తిమ్మరాజుపాలెంలో కొలువై ఉన్న ప్రసిద్ధ అధ్యాత్మిక పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ కోట సత్తెమ్మ ఆలయంలో శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారిని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, వేద పండితులు మంత్రి దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆషాడ మాస ఉత్సవాల సందర్భంగా శక్తిస్వరూపిణి అయిన అమ్మవారికి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి దుర్గేష్ కు ఆలయ అధికారులు, పూజారులు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల సందర్భంగా కూరగాయలతో శోభాయమానంగా తీర్చిదిద్దిన ఆలయ ప్రాంగణం, ముఖ మండపం, గర్భగుడిని, ఆలయ పరిసర ప్రాంతాలను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆలయాలు, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా కోట సత్తెమ్మ ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ శంకు చక్ర గధ అభయ హస్త యజ్ఞోప వేదధారిణిగా ఏకశిల స్వయంభు విగ్రహంతో త్రిశక్తి స్వరూపిణిగా కొలువైన కోటసత్తెమ్మ తల్లిని దర్శనం చేసుకోవడం మనసుకు తృప్తినిచ్చిందన్నారు. కొలిచిన వారికి కొంగుబంగారమై నిలిచే కోట సత్తెమ్మ అమ్మవారు నేడు శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులందరికీ ఆశీర్వాదం అందిస్తుండటం శుభ సందర్భంగా అభివర్ణించారు. ఆషాడ మాసంలో శాకాంబరి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు ప్రాంత ప్రజలని, రాష్ట్ర ప్రజలకు సుభిక్షంగా ఉంచాలని, వేలాదిగా తరలివచ్చే భక్తులకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలతో, ఆకట్టుకునే ముఖ ద్వారంతో, ఎత్తైన రాజగోపురంతో అలరారుతున్న కోట సత్తెమ్మ ఆలయం తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమన్నారు. భక్తుల సంఖ్య రోజురోజుకు క్రమక్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో అఖండ గోదావరి ప్రాజెక్టులో అంతర్భాగంగా కోటసత్తెమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా అధ్యాత్మికతను మెరుగుపరిచేందుకు ఆలయ ఆవరణం అభివృద్ధి, ఆలయ గోపురం ఆధునికీకరణ చేయడంతో పాటు భక్తుల సౌకర్యార్థం అదనపు యాత్రికుల వసతి గృహాలు తదితర అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో సంబంధిత అంశాలు పొందుపరిచామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. బయట నీటి సామర్థ్యం పెరిగితే డ్రైనేజీ వాటర్ ఆలయంలోకి వచ్చే అవకాశముందని గుర్తించి దీర్ఘకాలిక పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తూరలను శుభ్రపరిచి నీరు బయటకి వెళ్లేందుకు తాత్కాలిక ప్రాతిపదికన చర్యలు చేపడతామన్నారు.పర్యాటక శాఖ మంత్రిగా తాను కోట సత్తెమ్మ ఆలయ దీర్ఘకాలిక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తో భక్తులు ఫోటోలు దిగారు. తమ అభిమాన నేతను కలుసుకున్నామని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పిఠాపురం జనసేన పార్టీలో ప్రాధాన్యత దక్కక మదనపడుతున్న నాయకులు







**గొల్లప్రోలు జూలై 20.మనంన్యూస్.** మండల కేంద్రమైన పట్టణ గ్రామీణ ప్రాంతాలలోజనసేనపార్టీకిపనిచేసిన నాయకులుపార్టీలోప్రాధాన్యతఅంత గా.దక్కక పోవటంతో పవన్ అభిమా నులుమదనపడుతున్నారన్న గుసగు సలు వినిపిస్తున్నాయి వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన గొల్లప్రోలు లో జనసేన పార్టీ నాయకుడిగా పవన్ కళ్యాణ్ విజయంలోకీలకపాత్ర పోషిం చిన స్థానిక నాయకుడుతెలుసుకుం దాం.99 నుండి. మాజీ కేంద్రమంత్రి మల్లిపూడి మంగపతి పల్లవ రాజు ముఖ్య అనుచరుడిగా గొల్లప్రోలు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆ పార్టీకి 2009 వరకు సుదీర్ఘ సేవలు అందించిన స్థానిక రాజకీయాలలో దూసుకుపోయిన నాయకుడిగా పేరుగాంచిన పర్ల రాజా కాకినాడ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రాధాన్యత తగ్గడంతో వైసీపీ పార్టీ నాయకుల కోరిక మేరకు 2012 లో పిఠాపురం వైసిపి పార్టీలో పనిచేస్తూ 2014లో వైసీపీ అధిష్టానం వర్గం ఆదేశాల మేరకు పర్ల రాజాగొల్లప్రోలు వైసీపీ పార్టీపట్టణఅధ్యక్షుడిగానియమితులై9 సంవత్సరాలపాటుఆపార్టీకి ఆయ న సేవలందించి2023లో అధికారంలో ఉన్న జగన్ పార్టీకి గుడ్ బై చెప్పి పర్ల రాజా అనుచరుల కోరిక మేరకు జనసేనపార్టీకండువాఅప్పటి పిఠాపు రం జనసేనపార్టీఇన్చార్జిగా వ్యవహరి స్తున్నప్రస్తుతకాకినాడఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాసు సమక్షంలో ఆపార్టీ కండువా కప్పుకున్న నాయకుడు పర్ల రాజా. పిఠాపురంలో ఎక్కడ వెతికినా కనిపించడంలేదనిజనసేనపార్టీవర్గాల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి అసలుఏమయిందిపిఠాపురంలోపవ న్ కళ్యాణ్ విజయానికి అహర్నిశలు శ్రమించిన నాయకుడుఉద్దేశంఏమిటి అన్నదిడాలర్లప్రశ్నగామిగిలిపోయింది అన్నారుఇలాంటినాయకులకారణం గానే పిఠాపురంలో పవన్ విజయం వెనకాల ఉన్న రహస్యమనిఆపార్టీ వర్గాలనుండివినిపిస్తున్నమాట దీనికి కారణం పార్టీ లో దక్కని ప్రాధాన్యతగా చెప్పాలిమరిఇలాంటిసీనియర్ నాయ కులుపిఠాపురంలోసంఖ్యఅధికంగానే కనిపిస్తుంది కొంతమంది నాయకులు కోట్ల రూపాయలుఖర్చుపెట్టారుమరి కొంతమందికాపునేతలు పవన్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారు జనసేన పార్టీ పిఠాపురం ఎమ్మెల్యేగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధిపథంలోదూసుకుపోయేలా100. కోట్లాది రూపాయల ప్రభుత్వం నిధులు తన సొంత నిధులు ఖర్చు చేస్తూపిఠాపురాన్నిఆదర్శనియోజకవ ర్గంగా తీర్చిదిద్దే ఎందుకు ఇటీవల నియోజకవర్గంలో సంక్షేమ అభివృద్ధి పరుగులుపెట్టిస్తున్నారు రాజకీయాని కిసంక్షేమఅభివృద్ధిసరిపోదుఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ నియోజకవర్గ ప్రజలకు కూడా కనిపించాలని ప్రజల నుండి వినిపిస్తున్నమాటఅసలుపిఠాపురం పార్టీ శ్రేణులపరిస్థితులుతెలుసుకోవ లసినఅవసరంప్రతిరాజకీయనాయ కుల ప్రథమకర్తవ్యంగాచెప్పాలిమరి. స్థానికంగా నాయకులతోనే ప్రజలు ప్రజలతోనేనాయకులుమమేకంఅవు తారుప్రజలకుకావలసింది సంక్షేమం అభివృద్ధిపక్కన పెడితే ఓట్లువేసి గెలిపించుకున్ననాయకుడుఅందుబా టులో లేకపోతేసామాన్యమధ్యతరగ తిప్రజలకు న్యాయం జరుగుతుందా అన్నదిప్రశ్నగామిగిలిపోతుందిస్థానిక నేతల పాత్ర రాజకీయాలలో కీలకం అందుచేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్నిప్రజలుఅప్పటికిఇప్పటి గౌరవిస్తారురాజ్యాంగంలోపొందుపరి చిన వాటిని అనుసరిస్తూ ప్రజలకు అందుబాటులోఉండేదేస్థానిక నాయక త్వంఅనిరాజకీయనిపుణులుతెలిపా రుగతవైసిపిప్రభుత్వం రాష్ట్రంలో151 అసెంబ్లీస్థానాలుపొందిచివరకు మాజీ ముఖ్యమంత్రిజగన్ ప్రజలకుఅందు బాటులోలేకపోవడమేఈనాడు ఆంధ్రప్రదేశ్లో వైసీపీ పార్టీ కుప్పకూలి 11 సీట్లకుపరిమితమైందనిరాజకీయ విశ్లేషకులు నుండి వినిపిస్తున్న మాట దీనిపైరాష్ట్రజనసేనపార్టీఅధిష్టానవ ర్గం.మదనపడుతున్నజనసననాయ కులకున్యాయంజరుగుతుందా అన్నది ప్రశ్నగా మిగిలిపోయింది ముఖ్యంగాపిఠాపురంలోకాపుసామా వర్గాన్ని కాపాడుకునే బాధ్యత రాష్ట్ర డిప్యూటీసీఎంపిఠాపురంశాసనసభ్య డు.పవన్ కళ్యాణ్ పైఉందిఅన్న సమాధానంస్థానికనేతలనుండి ఇస్తున్న మాట..

# రోజూ ఒక కప్పు సోయాబీన్‌ను ఉడకబెట్టి తినండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

ఆరోగ్యకరమైన ఆహారాలు తినేందుకు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ సాయంత్రం అయిందంటే చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకే ఆసక్తిని చూపిస్తుంటారు. కానీ సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో ఆరోగ్యకరమైన ఆహారాలనే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు, శక్తి లభించడంతోపాటు రోగాలను తగ్గించుకోవచ్చు. ఇక అలాంటి ఆరోగ్యవంతమైన ఆహారాల్లో సోయాబీన్ మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. సాధారణంగా వీటిని చాలా మంది తినరు. కానీ అవి అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటాయి. సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. వీటిని రోజంతా నీటిలో నానబెట్టి సాయంత్రం ఉడికించి కాస్త పోపు వేసి గుడాల (గుగ్గిళ్ల) మాదిరిగా చేసుకుని తినవచ్చు. దీంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

పోషకాలు అధికం..

సోయాబీన్స్‌ను 100 గ్రాముల మోతాదులో ఉడకబెట్టి తింటే సుమారుగా 170 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 18 గ్రాములు, కొవ్వులు 9 గ్రాములు, పిండి పదార్థాలు 6 గ్రాములు, ఫైబర్ 6 గ్రాములు లభిస్తాయి. అలాగే విటమిన్లు కె, బి9, బి1, బి2, బి3, బి5, బి6, ఐరన్, మాంగనీస్, ఫాస్ఫరస్, కాపర్, మెగ్నిషియం, జింక్, పొటాషియం, సెలీనియం, క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు సోయాబీన్ ను రోజూ తింటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. సోయాబీన్స్‌లో వృక్ష సంబంధమైన ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్‌వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం వీటిని తినవచ్చు. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

గుండె ఆరోగ్యానికి..

సోయాబీన్‌లో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరరీంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రక్త నాళాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి సోయాబీన్ ఎంతగానో మేలు చేస్తుంది. సోయాబీన్ గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఇందులో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక సోయాబీన్‌ను తింటే డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. వీటితో షుగర్ ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

ఎముకల దృఢత్వానికి..

సోయాబీన్‌లో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీంతో వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఎముకలు పెళుసుగా మారి సులభంగా విరగకుండా దృఢంగా ఉంటాయి. ఎముకలు గుల్లబారిపోవడం తగ్గుతుంది. 45 ఏళ్లు దాటిన మహిళలు మెనోపాజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. కానీ సోయాబీన్‌ను తింటే వారి ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం బయట పడవచ్చు.

బరువు తగ్గేందుకు..

సోయాబీన్‌ను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో



ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారు రోజువారి ఆహారంలో సోయాబీన్‌ను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోయాబీన్‌లో ఐసోఫ్లేవోన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.